మద్యం తాగి వాహనాలు నడపరాదు

లోక్‌అదాలత్ నిర్వహిస్తున్న రిటైర్డ్ సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మణ్

చేవెళ్లటౌన్, జూన్ 9 : వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడపరాదని, మరోసారి ఇలాంటి కేసులు కాకుండా చూసుకోవాలని రిటైర్డ్ సీనియర్ సివిల్ జడ్జి కే.లక్ష్మణ్ తెలిపారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు అవరణలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకోవాలని తెలిపారు. లోక్ ఆదాలత్‌లో 129 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశం, ఏఎస్సై చంద్రునాయక్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

ఎంఈవోకు విరాళం అందజేస్తున్న మాజీ సర్పంచ్ నర్సింహులు

షాబాద్, జూన్ 9: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తామని సర్దార్‌నగర్ మాజీ సర్పంచ్ మునగపాటి నరసింహులు అన్నారు. సోమవారం షాబాద్ మండల పరిధిలోని సర్దార్‌నగర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరిసరాలను శుభ్రం చేసేందుకు రూ. 5వేల విరాళాన్ని ఎంఈవో లక్ష్మణ్ నాయక్‌కు అందజేశారు. అనంతరం ఎంఈవో మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయసింహ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంతోశ్‌కుమార్, గ్రామస్తులు గౌండ్ల శ్రీనివాస్, అశోక్ కుమార్, కలామ్ తదితరులు పాల్గొన్నారు.

జీవాల ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలి

మక్తగూడలో మేకకు చిటుక వ్యాధి నివారణ టీకాలు వేస్తున్న డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి

షాబాద్, జూన్ 9: జీవాల ఆరోగ్యంపై రైతులు జాగ్రత్తలు పాటించాలని రేగడి దోస్వాడ పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం షాబాద్ మండల పరిధిలోని మక్తగూడలో గొర్రెలు, మేకలకు చిటుక వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో జీవాలకు ఉచితంగా వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నామని చెప్పారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది బాలరాజ్, శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి

- ఎంఈవో లక్ష్మణ్‌నాయక్
- బడిబాటలో భాగంగా బొబ్బిలిగామలో ఇంటింటి సర్వే

షాబాద్ : బొబ్బిలిగామలో బడిబాటలో పాల్గొన్న ఎంఈవో లక్ష్మణ్ నాయక్

కేశంపేట : బడిబాటలో పాల్గొన్న యూటీఎఫ్ నేతలు

షాబాద్, జూన్ 9: విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని షాబాద్ ఎంఈవో లక్ష్మణ్ నాయక్ అన్నారు. సోమవారం బడిబాటలో భాగంగా ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి షాబాద్ మండల పరిధిలోని బొబ్బిలిగామ గ్రామంలో ఇంటింటి సర్వేలో ఉపాధ్యాయులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ బడుల్లో పాఠాలు బోధించే ఉపాధ్యాయులు ఉన్నత విద్యావంతులై, పోటీ పరీక్షల్లో నెగ్గిన నిష్ణాతులైన వారే బోధిస్తారని, విద్యార్థుల చదువు విషయంలో ఉపాధ్యాయులు బాధ్యతగా ఉంటారని తెలిపారు. అనంతరం ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న 12 మంది విద్యార్థులను స్థానిక ప్రాథమిక పాఠశాలలో అడ్మిట్ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో క్లస్టర్ సీఆర్పీ లింగం, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

హైతాబాద్‌లో..

బడిబాటలో భాగంగా షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్‌లో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంతతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాజా మియా పటేల్, గ్రామస్తులు అత్తిలి శ్రీనివాస్ రెడ్డి , శ్రీరాములు, ప్రవీణ్, రవి, నర్సింహులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

కేశంపేట : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించి పాఠశాలలను బలోపేతం చేయాలని యూటీఎఫ్(ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) కేశంపేట మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ పిలుపునిచ్చారు. యూటీఎఫ్ జిల్లా కమిటీ పిలుపు మేరకు సోమవారం మండల పరిధిలోని లేమామిడి, నిర్దవెల్లి గ్రామాల్లో ప్రచార జాత నిర్వహించి చిన్నారుల తల్లిదండ్రులను చైతన్యం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా నాణ్యమైన విద్యాబోధన సాగుతుందని, విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఆటాపాటలతోపాటు కంప్యూటర్ కోర్సులో పరిజ్ఞానం కలిగేలా కృషి చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల ఉపాధ్యక్షుడు వినీత్ గౌడ్, కార్యదర్శులు విజయ్, అరుణ్, సీనియర్ సభ్యులు అరుణ, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య, ఉపాధ్యాయులు రజిత, పూజ, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి వర్గంలో మైనార్టీలకు దక్కని స్థానం

షాద్‌నగర్‌టౌన్, జూన్ 9: తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో మైనార్టీలకు నిరాశే మిగిలిందని తెలంగాణ జాగృతి షాద్‌నగర్ నియోజకవర్గ మాజీ కన్వీనర్ ఎండీ ముస్తఫా సోమవారం ప్రకటనలో తెలిపారు. మైనార్టీలను ఏ మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మంత్రి వర్గంలో మైనార్టీలకు స్థానం కల్పించకపోవడం బాధాకరమన్నారు. మైనార్టీలను కేవలం ఓటు బ్యాంక్‌గా వాడుకుంటున్నారని వాపోయారు. మైనార్టీలకు మంత్రి వర్గంలో చోటు కల్పించకుండా చిన్నచూపు చూస్తున్నారన్నారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ సారథ్యంలో మైనార్టీలకు పెద్దపీట వేశారని, మైనార్టీ నాయకుడిని ఉప ముఖ్యమంత్రి, హోంమంత్రిని చేయడంతో పాటు మైనార్టీలకు ఎమ్మెల్సీ, రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవులు, బీఆర్ఎస్ పార్టీలో రాష్ట్రస్థాయి పదవులను ఇచ్చిందని గుర్తు చేశారు.

పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇప్పించాలి

పీఆర్ శాఖ డిప్యూటీ కమిసనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ, గ్రామ పంచాయతీ యూనియన్ నేతలు

కేశంపేట, జూన్ 9 : గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇప్పించాలని ఏఐటీయూసీ, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నేతలు కోరారు. ఈ మేరకు సోమవారం వారు హైదరాబాద్ వెళ్లి పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ గ్రామ పంచాయతీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టంగుటూరి నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. రెండు నెలల నుంచి వేతనాలు ఇవ్వకపోవడంతో వారి కుటుంబాలు గడవడం కష్టంగా మారిందన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని, 8గంటల పని విధానం అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ గ్రామ పంచాయతీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరాజం, కోశాధికారి ఆంజనేయులు, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, సిబ్బంది పారేశ, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కడ్తాల్, జూన్ 9 : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కడ్తాల్ పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ తండ్రి కడారి శివరాజ (66) (విశ్రాంత ఉద్యోగి) రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో దవాఖానలో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. సోమవారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన అంతిమ యాత్రలో పాల్గొన్నారు. పరామర్శించిన వారిలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పరమేశ్, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, రైతు సంఘం మాజీ జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు లచ్చిరాం నాయక్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రవీందర్‌రెడ్డి, నర్సింహ, వేణుగోపాల్, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, మండలాధ్యక్షుడు వెంకటేశ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్‌అలీ, నాయకులు నర్సింహ, చందోజీ, భీక్యానాయక్, అసిఫ్‌అలీ, బీచ్యానాయక్, జహంగీర్ అలీ, మహేశ్, జగజీవన్‌రెడ్డి, అశోక్, వెంకట్‌రెడ్డి, పాండునేత, భిక్షపతి, యాదయ్య, కృష్ణయ్య, శేఖర్, రాములు, లక్ష్మణ్, మల్లేశ్, అశోక్‌రెడ్డి, మణికంఠ, మహేందర్, రాజేందర్, శ్రీనివాస్, రవి, రాజు, గణేశ్, సంతోశ్, దేవేందర్‌గౌడ్, పర్వతాలు, రామచంద్రయ్య, శివ తదితరులు ఉన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకోవాలి

విజేతలకు బహుమతి అందజేస్తున్న ఎమ్మె సత్యనారాయణ

కొత్తూరు, జూన్ 9: క్రీడల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ అన్నారు. కొత్తూరు మండల పరిధిలోని ఎస్‌బీ పల్లిలో ఎర్ర శ్రీకాంత్, జామకాయల శివ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ముగింపు ఉత్సవాల్లో ఎమ్మె సత్యనారాయణ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటల్లో ఎన్ని జట్లు పాల్గొన్నా గెలిచేది ఒక్క జట్టే అని అన్నారు. నాలుగు జట్లు పాల్గొన్న ఈ టోర్నమెంట్‌లో విజేతగా తెలుగు టైటాన్స్, రన్నరప్‌గా రాయల్ చాలెంజ్ జట్లు నిలిచాయి. విజేత జట్టుకు రూ.15 వేల నగదు, షీల్డ్ అందజేశారు. రన్నరప్ జట్టుకు రూ.10వేలు, షీల్డ్ అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వడ్డె బాలయ్య, అంబటి నరసింహ, ముకుందరెడ్డి, కడల శ్రీశైలం, ఎమ్మె అజయ్, కుమ్మరిగూడెం పాండు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

వీధినాటక కళాకారులకు ఆర్థిక సహాయం

కొందుర్గు, జూన్ 9 : మండల కేంద్రంలో జరిగిన చిరుతల రామాయణ వీధినాటక కళాకారులకు కొందుర్గు మాజీ వైస్ ఎంపీపీ రాజేశ్‌పటేల్ రూ.25వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి కళాకారులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో దేవమ్మగోపాల్, ఇస్తారమ్మ, మాణయ్య, వేణుగోపాల్, సాయి, సచిన్, నర్సింహులు, మల్లేశ్, రాఘవేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తుర్కయాంజాల్, జూన్ 9 : తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్ సబ్‌స్టేషన్ సాధారణ మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని ఆ శాఖ ఏఈ రాములు తెలిపారు. తొర్రూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని సప్తగిరి కాలనీ, విశ్వామిత్రా ఎన్‌క్లేవ్, లక్ష్య స్కూల్, కొహెడ, ఉప్పరిగూడ, వడ్డెర బస్తీ, ఎమ్మె ల్యే క్యాంపు కార్యాయలం, అల్లూరి వెంచర్, బృందావన్ కాలనీ, కోహెడ కోల్డ్ స్టోరేజీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

సబ్సిడీపై జనుము విత్తనాలు పంపిణీ

షాబాద్, జూన్ 9: రైతులకు సబ్సిడీపై జనుము (పచ్చిరొట్ట) విత్తనాలు పంపిణీ చేస్తున్నామని షాబాద్ మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 40కేజీల జనుము విత్తనాల బస్తాకు రూ.2,510 చెల్లించాలని స్పష్టం చేశారు. జనుము విత్తనాలు కావాల్సిన రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని షాబాద్ రైతు వేదిక వద్దకు రావాలని సూచించారు. మండల పరిధిలోని అ న్ని గ్రామాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వేముల్‌నర్వలో డీసీఎం బోల్తా

కేశంపేట, జూన్ 9 : వరిధాన్యంతో వెళ్తున్న డీసీఎం వ్యాను బోల్తా పడిన ఘటన కేశంపేట మండల పరిధిలోని వేముల్‌నర్వ సమీపంలో సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు.. కేశంపేట వైపు నుంచి ఇప్పలపల్లి రైస్ మిల్లు వద్దకు వరి ధాన్యంతో వెళ్తున్న డీసీఎం వేముల్‌నర్వ వద్దకు రాగానే బోల్తా పడింది. డీసీఎం ఓవర్‌లోడ్‌తో పాటు అతివేగం, అజాగ్రత్త కారణంగా అదుపుతప్పి బోల్తా పడి ఉంటుందని పేర్కొన్నారు. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదని తెలిసింది.

సరైన సాగు పద్ధతులు పాటించాలి

చేవెళ్ల రూరల్ : ఊరెళ్లలో మాట్లాడుతున్న సీనియర్ శాస్త్రవేత్త ప్రగతి కుమారి

చేవెళ్ల రూరల్, జూన్ 9 : రైతులు వ్యవసాయంలో సరైన సాగు పద్ధతులు పాటించాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సీనియర్ శాస్త్రవేత్త ప్రగతి కుమారి అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరెల్ల గ్రామంలో జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ విశ్వవిద్యాలయం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రగతి కుమారి హాజరై మాట్లాడుతూ.. శాస్త్ర, సాంకేతిక సాగు పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. ఏఈవో ప్రతిభ మాట్లాడుతూ.. గ్రామంలోని రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి చేస్తూ సుస్థిర వ్యవసాయ విధానాన్ని అవలంబించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలతో జాగ్రత్తగా ఉండాలి

యాచారం : నకిలీ విత్తనాలతో రైతులు జాగ్రత్తగా ఉండాలని రాజేంద్రనగర్‌లోని జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు శ్రీనివాస్, రాజేశ్వర్ నాయక్, కిరణ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని నజ్దిక్ సింగారం, మొండి గౌరెల్లి గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. శాస్త్రవేత్తలు రసాయన ఎరువుల వాడకం, మైక్రో ఇరిగేషన్ సిస్టమ్స్, డ్రిప్ స్ప్రింక్లర్లను స్వీకరించడం ద్వారా నీటిపారుదల, నీటి వినియోగాన్ని తగ్గించడం, సేంద్రియ వ్యవసాయం, స్థిరమైన వ్యవసాయం, వాతావరణ మార్పులు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విత్తనాలు, ఎరువులుకొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. అధిక పంట దిగుబడికి వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రాజేందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి రవినాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

యాచారం : నజ్దిక్ సింగారంలో మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్త

నందిగామలో సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగులు అందజేసి, నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం తహసీల్దార్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని లింగారెడ్డిగూడలో నిర్వహించిన బడిబాటలో ఆయన పాల్గొన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో బడిబాట కార్యక్రమాన్ని ఎంఈవో మనోహర్, నాయకులతో కలిసి ప్రారంభించారు. షాద్‌నగర్ పట్టణంలో జూలై 12న తెలంగాణ స్కూల్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సౌత్ ఇండియా జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలకు సంబంధించిన కరపత్రాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

- నందిగామ/షాద్‌నగర్ రూరల్/షాద్‌నగర్‌టౌన్, జూన్ 9

ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులో రాయితీ కల్పించాలి

ఆదిబట్ల, జూన్ 9 : జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు రాయితీ కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సలీం, ఉపాధ్యక్షుడు కొనియాల భాస్కర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు చెక్కల శ్రీశైలం, కార్యదర్శి రాఘవేందర్ యాదవ్ (రఘు)తో పాటు కార్యవర్గ సభ్యులు కోరారు. సోమవారం రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డితో పాటు జిల్లా విద్యా శాఖాధికారికి వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో మాదిరిగా ఉన్న ఫీజులో 50 శాతం రాయితీ కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని పే ర్కొన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, వర్కల చందు, ప్రేమ్, శ్రీనివాస్, రాజ్‌కుమార్, శ్రావణ్, మహేందర్, ప్రదీప్, పాండు, బాలు, భాస్కర్, పాండు రంగారెడ్డి, శ్రీనివాస్, ఇలియాజ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు పనులు త్వరగా పూర్తిచేయాలి

ఆమనగల్లు : పట్టణంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు పనులు త్వరగా పూర్తి చేయాలని ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాళ్ల రవీందర్ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు దరఖాస్తు అందజేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు నిర్మించకపోవడంతో దళారుల చేతుల్లో రైతులు మోసపోతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. రైతులు తెచ్చిన కూరగాయలకు సిండికేట్‌గా ఏర్పడి ఇష్టానుసారంగా ధరలు నిర్ణయించడంతో రైతులకు మద్దతు ధర లభించడం లేదని తెలిపారు. అలాగే పట్టణంలోని సురసముద్రం చెరువు నిర్వహణలో అవకతవకలు జరుతుగుతున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు.

రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి

కొందుర్గు, జూన్ 9 : రైతులు తప్పని సరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని కొందుర్గు ఏఈవో వాసవి సోమవారం రైతులను కోరారు. రైతులు తమ ఆధార్‌కార్డుతో ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకుంటే 14 నంబర్లతో కూడిన యూనిక్‌కోడ్ వస్తుందని, తద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలను పొందేందుకు మార్గం మరింత సులభతరమవుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కోరారు.

గ్రామాల్లో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు

చేవెళ్ల రూరల్ : గుండాలలో రైతుకు ప్రొసీడింగ్ అందజేస్తున్న ఆర్డీవో చంద్రకళ , తహసీల్దార్ కృష్ణయ్య

చేవెళ్ల రూరల్, జూన్ 9 : మండల పరిధిలోని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు కొనసాగుతున్నాయి. చేవెళ్ల మండల పరిధిలోని గుండాల, రేఘడిఘనాపూర్ గ్రామాల్లో ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ కృష్ణయ్య, డీటీ రాజేంద్ర, శంకర్‌పల్లి మండల పరిధిలోని కొత్తపల్లి, దొంతాన్‌పల్లి గ్రామాల్లో తహసీల్దార్ సురేందర్, కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ఇచ్చిన దరఖాస్తులను స్వీకరించి వాటిలో కొన్ని అక్కడికక్కడే పరిష్కరించి ప్రొసీడింగ్స్ అందజేశారు.

సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

కేశంపేట: భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ ఆజంఅలీ అన్నారు. సోమవారం నిర్వహించిన దత్తాయపల్లి రెవెన్యూ సదస్సులో 8, చింతకుంటపల్లిలో 6 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆయా సమస్యలను త్వరతోనే పరిష్కరిస్తామని తహసీల్దార్ వివరించారు. కార్యక్రమంలో ఆర్ఐ నివేదిత, రెవెన్యూ సిబ్బంది శివకుమార్ పాల్గొన్నారు.

చందానగర్‌లో..

మొయినాబాద్: సదస్సుల్లో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని తహసీల్దార్ గౌతమ్ కుమార్ అన్నారు. సోమవారం మొయినాబాద్ మండల పరిధిలోని చందానగర్‌లో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు సమస్యలు పరిష్కరించాలని ఫిర్యాదు చేశారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి మండల, డివిజన్, జిల్లా స్థాయిలో అధికారులు కృషి చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వినోద్ కుమార్, ఆర్ఐ రాజేశ్ పాల్గొన్నారు.

ఆమనగల్లులో..

ఆమనగల్లు : మండల పరిధిలోని రెవెన్యూ సదస్సులు కొనసాగుతున్నాయి. సోమవారం తహసీల్దార్ లలిత ఆధ్వర్యంలో ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని రైతు వేదిక భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 55 మంది రైతులు ఫిర్యాదు చేశారని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పర్యటనలో కత్తితో యువకుడి హల్‌చల్

నందిగామ, జూన్ 9 : మండల కేంద్రంలో సోమవారం ఎమ్మెల్యే పర్యటనలో ఓ యువకుడు కత్తితో హల్‌చల్ చేశాడు. సోమవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ సదస్సులో పాల్గొని ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో నందిగామ గ్రామానికి చెందిన ఓ యువకుడు కత్తిని పట్టుకొని ర్యాలీలోకి వచ్చి హల్‌చల్ చేశాడు. గమనించిన నందిగామ ఎస్సై యదయ్య, పోలీసు సిబ్బంది యువకుడిని చాకచక్యంగా పట్టుకొని కత్తిని స్వాధీనం చేసుకున్నారు. యువకుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనతో అక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు.

ఎంకిర్యాలలో బీసీ సేన గ్రామ కమిటీ ఎన్నిక

నూతన కమిటీకి నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

కొందుర్గు, జూన్ 9 : మండల పరిధిలోని ఎంకిర్యాలలో బీసీ సేన మహిళా గ్రామ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీసీ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షురాలిగా యాదమ్మ, ఉపాధ్యక్షురాలిగా కవిత, ప్రధాన కార్యదర్శిగా లలిత, కార్యదర్శిగా మాధవి, కోశాధికారిగా పుష్ప, సహాయ కార్యదర్శిగా పార్వతమ్మను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ బీసీల హక్కులకోసం పాటుపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వరలక్ష్మి, వెంకటేశ్, అనిత పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

శంకరయ్య (ఫైల్)

చేవెళ్ల రూరల్, జూన్ 9 : ఇంట్లో లైట్ వెలగకపోవడంతో మీటర్ దగ్గరకు వెళ్లి చెక్ చేస్తుండగా ప్రమాదవశాత్తు షాక్ రావడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన చేవెళ్ల మండల పరిధి మీర్జాగూడలో జరిగింది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన జెగ్గ శంకరయ్య (40) భార్య పద్మతో కలిసి 3 నెలల నుంచి శంషాబాద్